---

పల్లవి: అందాలన్నీ నీవే ఆనందాలన్నీ నీవే

మా రాణి అలివేణి నీవేలే ||2||

ఈ లోకాన నీ సాటి లేరెవ్వరూ ||2||

నీ జోడైన జతగాడు లేరెవ్వరూ ||పల్లవి 2||

ఒక చూపు విసిరితే కోటి కోటి బాణాలు ||2||

సొగసుగా సొగసుగా కులికితే ఎగిరిపోవు ప్రాణాలు

చిరునగవు నవ్వితే వరహాలు వ్రాలు

ముద్దు ముద్దుగా పలికితే ముత్యాలు వ్రాలు

ముద్దుగా పలికితే ముత్యాలు వ్రాలు ముద్దు ముద్దుగా ..||పల్లవి2||

పొంగారు వయసున్న బంగారు బొమ్మ ..అయ్యో ..

ఎన్నాళ్ళు ఇంకెన్నాళ్ళు నీకీ ఎకాంతమమ్మా

ఎన్నాళ్ళు దాచినా ఈ కన్నె వయసు

ఏ దొంగ దోచేనో ఎవరికీ తెలుసు

ఏ దొంగ దోచునో ఎవరికీ తెలుసు ఆ ఏ దొంగ

ఏ దొంగ దోచునో ఎవరికీ తెలుసు..... ||పల్లవి 2||

www.telugulyrics.org